
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

ఆదివారం 5 జనవరి 2025


## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి



మిగతా 8లో

## సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలి

- సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.చంద్రశేఖర్



మిగతా 5లో

## రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు

:రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్




- ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మహోత్సవాలు.
- జిల్లా కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్.
- జిల్లాలో ట్రాఫిక్ సమస్యలను తొలగించడానికి సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద పోలీస్ శాఖకు మోటార్ బైకులు ఏర్పాటు.

మిగతా 4లో

## అంధుల అక్షర ప్రధాత లూయిస్ బ్రెయిలి 216వ జన్మదిన వేడుకలు





- దివ్యాంగుల ప్రజావాణి కి 14 దరఖాస్తులు
- ఈనెల 8న దివ్యాంగుల కొరకు ప్రత్యేక జాబ్ మేళా

: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

మిగతా 8లో



## మంత్రి లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

: ఎమ్మెల్యే సంజీవరెడ్డి

మిగతా 8లో



# తల్లిదండ్రుల కళలను సహకారం చేయాలి : విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ

- విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కేరాఫ్ అడ్రస్ జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్
- పాఠశాల డైరెక్టర్ కె.సతీష్ కుమార్
- ఘనంగా జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్లో 4వ వార్షికోత్సవ వేడుకలు
- చదువుల్లో క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం




జిన్నారం మేజర్ న్యూస్:విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సాహకారం చేయాలని విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ అన్నారు. శనివారం బొల్లారం







మున్సిపాలిటీ పరిధిలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్లో డైరెక్టర్ కె.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ వార్షికోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య




అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పాఠశాల యజమాన్యం చేస్తున్న కృషిని అభినందించారు.విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రుల కలలను సాహకారం చేయాలని ఆకాంక్షించారు.విద్యా రంగంలో వస్తున్న మార్పులకు







అనుగుణంగా పాఠశాల యజమాన్యం నాణ్యమైన విద్యను అందించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ కె.సతీష్ కుమార్ మాట్లాడుతూ... ప్రణాళిక బద్ధంగా విద్యార్థులకు విద్యాబోధన అన్ని రంగాలలో నైపుణ్యాలను సాధించేలా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. కో ఫౌండర్ స్మిత





భోగరాజు మాట్లాడుతూ... పాఠశాలలో అన్ని విభాగాల్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలతో పాటు నాణ్యమైన విద్యకు ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. అనంతరం మరో ముఖ్యఅతిథి గా హాజరైన అడిషనల్ కమిషనర్ వి.వి. ఎల్ సుభద్రదేవి మాట్లాడుతూ... ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ డిజిటల్ విధానంలో విద్యాబోధన చేపడుతున్న పాఠశాల యజమా న్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా క్రీడల్లో చదువుల్లో రాణించిన విద్యార్థులకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ డి.నాగమణి,ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ కి భార్గవ్ ఎంపిక

సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా సోషల్ స్టడీస్ ఫోరం నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో ఇర్కోడ్ మోడల్ స్కూల్ విద్యార్థి కె.భార్గవ్ మూడవ ర్యాంక్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రవిందర్ గౌడ్ తెలిపారు. శనివారం సిద్దిపేటలోని టిటిసి భవన్ లో ఇంగ్లీషు మీడియం స్కూల్స్ స్టూడెంట్స్ 40 మంది పరిక్ష రాయగా అందులో భార్గవ్ 67 మార్కులు సాధించి జిల్లా తృతీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భార్గవ్ ని ఉపాధ్యాయులు స్నేహలత, శ్రీదేవి అభినందనలు తెలిపారు.



## సి ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంప్యూటర్ లాబ్‌ను అందజేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి




అక్బర్ పేట భుంపల్లి మండలం పోతరెడ్డి పేట గ్రామ జిల్లా పరిషత్ స్కూలుకు. సి ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా 15 లక్షల రూపాయల ఖర్చుతో పేద విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్ ఫర్నిచర్ ను అందించి 311మంది విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఇవ్వడానికి ట్రైనర్ ఏర్పాటు చేసి విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేలా ఉపాధ్యాయులకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు.

## సోషల్ టాలెంట్ టెస్ట్ పరీక్షలో రాష్ట్ర స్థాయికి ఎంపికయిన చికోడ్ విద్యార్థిని దిక్షిత



దుబ్బాక ఆర్సీ సూర్య మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా పట్టణ కేంద్రంలోని టీటీసీ భవన్ లో జిల్లా స్థాయిలో సోషల్ స్టడీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ పరీక్షలో తెలుగు మీడియం విభాగంలో ప్రథమ స్థానంలో దుబ్బాక మండల పరిధిలోని చికోడ్ గ్రామానికి చెందిన ఏ.దీక్షిత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చికోడ్ విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపికాయ్యారు.పాఠశాల నుండి ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థిని ని సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు విఠల్,ప్రధానోపాధ్యాయులు జానాకిరాములు ఉపాధ్యాయ బృందం కలిసి అభినందించారు.

## సెంట్రల్ బ్యాంకు ద్వారా సకాలంలో రుణాల మంజూరు హైదరాబాద్ జోన్ అధిపతి ధారాసింగ్ నాయక్



రామాయంపేట మేజర్ న్యూస్: దేశంలో ఉన్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా రైతులకు, వ్యాపారస్తులకు, చిరు మధ్యతరగతి వారికి ఆలస్యం లేకుండా సకాలంలో రుణాలను మంజూరు చేస్తున్నామని ఆ బ్యాంకు హైదరాబాద్ జోన్ ఆధిపతి ధారా సింగ్ నాయక్ వెల్లడించారు.. బ్యాంకు ద్వారా అందించే రుణాలతో వ్యాపారాలు అభివృద్ధి చేసుకొని బ్యాంకు ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని సెంట్రల్ బ్యాంక్ హెడ్ ధారాసింగ్ నాయక్ అన్నారు.రామాయంపేట మండల కేంద్రంలో శనివారం నూతన బ్యాంకు భవనాన్ని ఆయన ప్రారంభించారు. రామాయంపేటలో 1971లో సెంట్రల్ బ్యాంక్ ప్రారంభించామని,నేటికి 43 సంవత్సరాలు పూర్తయిందని, 90 కోట్ల టర్నోవర్ తో బ్యాంకు ముందుకు సాగుతుందని తెలిపారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు డిజిటల్ సేవలను అందుబాటులోకి తెచ్చామని, ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోజు రోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఖాతాదారులను సాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ హెడ్ కృష్ణమోహన్, బ్యాంకు మేనేజర్ డి.బీముడు నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ దేమే యాదగిరి, టి యు డబ్ల్యూ జె (%ఐయబ%) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.జి.శ్రీనివాస శర్మ ఖాతాదారులు ఎన్ని శెట్టి సంతోష్ గుప్తా , పబ్బ చంద్ర%శీ% గుప్తా , బ్యాంకు సిబ్బంది జన్ను ప్రసాద్, భరద్వాన్ పాన్ లాల్ తో పాటు వివిధ ప్రాంతాల నుండి సెంట్రల్ బ్యాంకు మేనేజర్ లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

## - టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి




రామచంద్రాపురం మేజర్ న్యూస్: రాష్ట్రంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి తెల్లాపూర్ లో అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు కొల్లూరి సత్తయ్య, కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో చేపట్టిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. మున్సిపాలిటీలో పనిచేసే 200 మంది పారిశుద్ధ్య కార్మికులకు స్వెటర్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని తెలిపారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మహిళలను కోటీశ్వరులను చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తిరుగుతుందని తెలిపారు. మహిళలు చదువుతూనే అన్ని రంగాల్లో రాణిస్తారు అన్న లక్ష్యంతో నాడు సావిత్రిబాయి పూలే మహిళలు చదువుకునే విధంగా ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. నాటి ఆమె కృషి వల్లనే నేడు తాము చదువుకొని ఈ స్థాయిలో ఉన్నామని తెలిపారు. అలాంటి మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. కొల్లూరి సత్తయ్య ఎడ్యుకేషనల్ సోసైటీని ఏర్పాటు చేసి కుల మతాలకు కతీతంగా పేద విద్యార్థులకు విద్యను అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. పేదల అభివృద్ధి కోసం వారు చేస్తున్న కృషి హర్షదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి, అరుణ్ గౌడ్, నవీన్ గౌడ్ తూర్పు శ్రీనివాస్, తెల్లాపూర్ సొసైటీ చైర్మన్ మల్లెపల్లి బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.సి.సి రాష్ట్ర గవర్నన్స్ వింగ్ జాయింట్ సెక్రటరీ కి ఘన సన్మానం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణానికి చెందిన చుక్కల నాగరాజు కి జాతీయ క్రిస్టియన్ కమ్యూనిటీ లో ఆయనను ఉన్నత పదవిలో ఎన్నుకున్న సందర్భంగా శనివారం నాడు సదాశివపేట పట్టణంలో ఇంద్రనగర్ కాలనీ యూత్ అధ్యక్షులు మారేపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ క్రిస్టియన్ కౌన్సిల్ లో తనకు తెలంగాణ రాష్ట్ర గవర్నన్స్ వింగ్ జాయింట్ సెక్రటరీ గా ఎన్నుకున్నందుకు జాతీయ క్రిస్టియన్ కౌన్సిల్ ఫాదర్ మరియు అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ శామ్ పాల్ కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. జాతీయ క్రిస్టియన్ కౌన్సిల్ బలోపేతం కొరకు తనవంతు నిస్వార్థ సేవ చేసుకుంటానని అన్నారు. ఈ సందర్భంగా ఇంద్రనగర్ యూత్ అధ్యక్షులు సాయికుమార్ కి మరియు యూత్ సభ్యులకు ధన్యవాదములు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో సమెల్ పాస్టర్, విష్ణు పాస్టర్, కిష్టపురం రామరాజు, కిష్టపురం రాజు, అన్నం రాజేష్, మారేపల్లి రమేష్, అలియాబాద్ అంజయ్య, అలియాబాద్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

# కత్తి కార్తీక గౌడ్ సేవలు అభినందనీయం

### -ఘనంగా కత్తి కార్తీక జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు- శుభాకాంక్షలు తెలిపిన పలు సంఘాల నాయకులు



దుబ్బాక ఆర్సీ సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గంలోని పేద ప్రజలకు తన స్వంత ఖర్చులతో కత్తి కార్తీక గౌడ్ చేస్తున్న సేవలు అభినందనీయమని టిసిఎఫ్ జిల్లా అధ్యక్షులు కుంభాల రవీందర్ ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాల్వ లింగం ఐ జెయు జాతీయ కౌన్సిల్ మెంబర్ యాడవరం భాస్కర్ గౌడ్ మానవ హక్కుల సంఘం మెంబర్ అహోబిలం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం దుబ్బాక పట్టణంలో కత్తి కార్తీక పౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షురాలు కత్తి కార్తీక గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కత్తి కార్తీక గౌడ్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా గర్భిణీ స్త్రీలకు మహాలక్ష్మి కానుక తొలిసురు ఆడ బిడ్డకు ఫిక్స్ డిపాజిట్ బాండ్లుతో పాటు ఆర్థిక సహాయ సహకారాలు అందించడంలో ఆమె విశేష జనాదరణ పొందుతుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి సచిన్ కర్ణాకర్ శ్రీనివాస్ నవీన్ రాజు బాలరాజ్ సుధాకర్, శేఖర్ ప్రసాద్ మహేందర్ తెలంగాణ కన్స్యూమర్ ఫోరం జిల్లా కార్యదర్శి మూర్తి నరేష్ రెడ్డి సెక్రటరీ భాస్కర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ మెంబర్ బండమీది మల్లయ్య దుబ్బాక పరశు రాములు గుర్రాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులలో తప్పుల తడకలు



మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు లో మండలంలో ఇటీవల మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులలో తప్పులు తడకలుగా ఉండడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. సలాకాపూర్ గ్రామానికి చెందిన కొమ్ము కిష్టమ్మ, వల్లంపట్ల గ్రామానికి చెందిన దేవులపల్లి లక్ష్మి లకు మంజూరైన చెక్కులలో తప్పులు దొర్లినట్లు బ్యాంక్ అధికారులు గుర్తించారు. లబ్ధిదారుల చెక్కులపై వేరే లబ్ధిదారుల అకౌంట్ నెంబర్లు ఉండడంతో బ్యాంక్ అధికారులు వాటిని రిజెక్ట్ చేశారు. దీంతో లబ్ధిదారులు మద్దూర్ తహసిల్దార్ రహీం కు చెక్కులను తిరిగి అందజేశారు. అధికారుల తక్షణమే స్పందించి తప్పులు దొర్లిన కళ్యాణ లక్ష్మి చెక్కులను సరిచేసి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

# హైనా దాడిలో లేగదూడ మృత్యువాత



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: హైనా దాడిలో లేగ దూడ మృత్యువాత పడిన సంఘటన దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.

గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తిగుళ్ల సంపత్ అనే రైతు తన వ్యవసాయ భావి వద్ద ఉన్న పశువుల పాకలో లేగ దూడను కట్టేసి సాయంత్రం ఇంటికి వచ్చాడు.

శనివారం తెల్లవారుజామున రైతు బావి వద్దకు వెళ్లి చూడగా లేగ దూడ మృతి చెంది కనిపించినట్లు తెలిపారు. ఈ ఘటనపై ఫారెస్ట్ అధికారులకు వెటర్నరీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడు, బైరాన్ పల్లి పశు వైద్యాధికారిని డాక్టర్ ఉషారాణి సందర్శించి పంచనామా నిర్వహించారు. లేగ దూడ అయినా దాడికి గురైనట్లు ఫారెస్ట్, పశు వైద్య అధికారులు తెలిపారు.

## 6 గ్యారంటీల అమలు చిత్త శుద్ధితో అమలు

### కాంగ్రెస్ ప్రభుత్వం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్



కొండాపూర్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేజర్ న్యూస్ తో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా అధినేతలు సోనియా గాంధీ. రాహుల్ గాంధీ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. దీపం పథకం కింద 200 యూనిట్ల విద్యుత్ ను వంటగ్యాస్ సిలిండర్ పై 500 సబ్సిడీ ప్రజలు వినియోగించుకుంటున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే త్వరలో రైతు భరోసాను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మండలంలోని అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి : మండల ప్రత్యేక అధికారి జగదీష్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ గ్రామాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలని రాయికోడ్ మండల ప్రత్యేక అధికారి జగదీష్ సిబ్బందికి ఆదేశించారు మండలములోని సింగీతం గ్రామములో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను శనివారం నాడు పరిశీలించారు అనంతరం సర్వే వేగవంతం చేయాలని సూచించారు శనివారం ప్రత్యేక అధికారి జగదీష్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు పక్క ఇళ్లు నిర్మించాలనే ఉద్దేశముతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తెచ్చింది అన్నారు పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడడంతో పాటు ఇందిరమ్మ యాప్ లో వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి అని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగదీష్ ఎంపీడీవో ఎంఎం షరీఫ్ పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ సీసీ శివయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలి

## - సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.చంద్రశేఖర్



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. శనివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు1, 2 లలో డబల్ బెడ్ రూమ్ పట్టాలు పొందిన ఇండ్ల యజమానులు, సొసైటీ సభ్యులతో అన్ని శాఖల అధికారులతో జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి తో కలిసి తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో అక్కడి సమస్యల గురించి, వసతుల గురించి పరిష్కార దిశగా సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యంగా పట్టా పొందిన లబ్ధిదారులందరూ ఐకమత్యంతో కుటుంబ సభ్యులు లాగా కలిసిమెలిసి ఉండాలని, సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని చెప్పారు. బేషజాలకు పోకుండా సానుకూల వాతావరణములో జీవనం కొనసాగించాలని, వారందరికీ దిశా నిర్దేశం చేశారు. జీహెచ్ఎంసీ, మున్సిపల్ శాఖల నుండి మీకు అందవలసిన అన్ని వసతులను అతి త్వరలోనే కల్పించడం జరుగుతుందని తెలిపారు. సొసైటీలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోగానే షాపుల అలాట్మెంట్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఇంటి యజమానులందరూ కొన్ని సమస్యలు మీ స్థాయిలో పరిష్కరించుకుంటే అంతకు రెట్టింపు స్థాయిలో ప్రభుత్వం నుండి, అధికారుల నుండి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారానికి సమిష్టిగా అందరూ కృషి చేయాలని కోరారు. అక్కడి నుండి అన్ని ప్రాంతాలకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం, ఇంటి నెంబర్ల కేటాయింపు, విద్యుత్తు, నీటి సౌకర్యం, డ్రైనేజీ సమస్యలు, పారిశుధ్య సమస్యలు, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, త్వరలోనే ఏర్పాటుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సమావేశానికి ముందు జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ మున్సిపల్ సాధారణ నిధుల నుండి నిర్మింపబడుతున్న ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను, బీటీ రోడ్, స్త్రీ శక్తి మహిళా క్యాంటీన్ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలోనే ప్రారంభోత్సవ కార్యక్రమం



ఏర్పాటు చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డికి సూచించారు. ఈ సమన్వయ సమావేశంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, తహశీల్దార్ సంగ్రామ్ రెడ్డి, మున్సిపల్ డీఈఈ సత్యనారాయణ, ఎఈఈ మౌనిక, సీడీపీఓ జయరాం నాయక్, ఆర్ఓ వెంకటరామయ్య, మేనేజర్ అఖిల్, జీహెచ్ఎంసీ ఏఈ సత్యనారాయణ, సైట్ ఇంజనీర్ ప్రణీత్, అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి, మున్సిపల్ సిబ్బంది, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లా

మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: మద్దూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో దూల్మిట్ట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంలో దాదాపు 1000 కి పైగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పేద ప్రజలకు అందించామని ఏ నియోజకవర్గంలో ఇలా సాధ్యం కాలేదని అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎంఆర్ఎఫ్ ఏ ఒక్క రోజు ఆలస్యం కాకుండా ప్రభుత్వం ద్వారా అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా ఇలానే కొనసాగిస్తామన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పార్టీలకు అతీతంగా పైసా ఖర్చు లేకుండా వ్యక్తిగతంగా వైద్యం విషయంలో నీలిమ హాస్పిటల్ ద్వారా వందలాది మందికి సేవలు అదిస్తున్నామన్నారు. అంతకుముందు రోడ్డు ప్రమాదంలో గాయపడిన లద్నూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు దండు సోమన్నను ఎమ్మెల్యే పరామర్శించారు. అదేవిధంగా అనారోగ్యంతో మృతి చెందిన బెక్కల్ గ్రామానికి చెందిన గుండె కన్నయ్య మృతదేహాన్ని ఎమ్మెల్యే సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు మధుసూదన్,




ఏజీ రహీం, ఎంపీడీవో రామ్మోహన్, చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, బి ఆర్ఎస్ మద్దూర్ దూల్మిట్ట మండలాల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మద్దూర్ మండల అధ్యక్షులు మేక మల్లేశం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు చొప్పరి వరలక్ష్మి సాగర్, వంగ భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్, మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు డ్రైవర్లపై ఎంతోమంది జీవితాలు ఆధారపడి ఉంటాయి : ఎమ్ వి ఐ శంకర్ నారాయణ



సిద్దిపేట:మేజర్ న్యూస్:ప్రయాణికులు ఎంతో నమ్మకంతో ఆర్టీసీలో ప్రయాణిస్తున్నారని వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత ఆర్టీసీ డ్రైవర్లదేనని అన్నారు సిద్దిపేట ఎమ్ వి ఐ శంకర్ నారాయణ. సిద్దిపేట బస్ డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బస్ డిపోలో శనివారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట ఎమ్. వి.ఐ.శంకర్ నారాయణ,ట్రాఫిక్ ఎస్ఐ ఎం.గోపాల్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ గతంలో వారం రోజులపాటు భద్రతా వారోత్సవాలు నిర్వహించేదని ప్రస్తుతం ప్రమాదాలు లేకుండా ఆర్టీసీ ఉండాలనే ఉద్దేశంతో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల పేరిట జనవరి 1 నుండి 31వరకు నెలరోజుల పాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. బస్ డ్రైవర్ చేతిలో ఎంతో మంది జీవితాలు ఆధారపడి ఉంటాయని,ఆర్టీసీ డ్రైవర్ ను నమ్ముకొని ప్రయాణికులు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రమాదాలు జరగకుండా ప్రతి డ్రైవర్ జాగ్రత్త వహించాలని అన్నారు. ఈ మధ్య కాలంలో ఎక్కువ ప్రమాదాలు తొందరపాటు చర్యల వల్ల,ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడం వల్ల జరుగుతున్నాయని వాటిని నివారించి జీరో ప్రమాదాల వైపు ఆర్టీసీని నిలబెట్టాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఎమ్ వి ఐ శంకర్ నారాయణ,ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డిలు మాట్లాడుతూ ఆర్టీసీ అంటే ప్రజలకు ఎంతో నమ్మకం ఉందని కావున జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యం చేర్చాలని అదేవిధంగా డ్రైవర్ ల ఆరోగ్యం కూడా అంతే జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. బైక్ నడుపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని దీనివల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆయా ప్రమాదాలను నివారించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎమ్ విఐ నేహా,శ్రీకాంత్,డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎస్.మహేశ్వరి,మెకానికల్ ఇంజనీర్ రంజిత్ కుమార్,దుబ్బాక డిపో ఇంచార్జ్ కనకలక్ష్మి,సూపర్వైజర్లు,డ్రైవర్లు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపే చర్యలు తప్పవు - అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి



టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్ : వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి హెచ్చరించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం టేక్మాల్ లో ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో రోడ్డు నిబంధన లపై అవగాహన కల్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా రోడ్డుపైనకు రావద్దని తెలిపారు. ప్రైవేటు వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని సూచించారు. సెల్ఫోన్ మాట్లాడుతూ ప్రయాణం ప్రమాదకరమని వాహనాలు నడిపేటప్పుడు సెల్ఫోన్ ఎవరు మాట్లాడకూడదని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు ఫోన్ మాట్లాడడం అత్యవసరమైతే వాహనాన్ని రోడ్డు పక్కకు నిలుపుకొని ఫోన్ మాట్లాడాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. నిబంధనలు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉదయం వేళలో పోలీస్ స్టేషన్ ముందు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. కాగితాలు లేని, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేశారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు అండగా ఉంటాం

### సమగ్ర శిక్ష ఉద్యోగులకు :బి ఆర్ ఎబీస్ అండగా ఉంటుంది సునీత లక్ష్మారెడ్డి



కొల్చారం మేజర్ న్యూస్: సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన లో భాగంగా 26వ రోజు మెదక్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల శిబిరాన్ని సునీత లక్ష్మారెడ్డి సందర్శిస్తూ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటామని సంఘీభావం ప్రకటించారు అధికారంలోకి రాకముందు సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాట నేడు పదవి మీద కూర్చున్న తర్వాత చెప్పే మాటకి పొంతల లేకుండా ఉందని ప్రభుత్వాన్ని విమర్శించారు కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం తన మొండివైఖరిని మానుకొని సమగ్ర శిక్ష ఉద్యోగుల యొక్క సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు రాజు ప్రధాన కార్యదర్శి పాషా తో పాటు కొల్చారం మండల జడ్పిటిసి మేఘమాల సంతోష్ కొల్చారం మండల సమగ్ర శిక్షా సిబ్బంది సంపత్ కుమార్, రాజశేఖర్, ధరణి, నవీన్, శ్రీనివాస్, నాగేందర్, లక్ష్మి ఉద్యోగులు పాల్గొన్నారు

## పలు పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ బి.సత్తయ్య



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు పరిశీలన పరిశోధన విజ్ఞానాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి బచ్చలి సత్తయ్య పేర్కొన్నారు. శనివారం మండల పరిదిలోని మేదినిపూర్, రామునిపల్లి,ముద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు. కనీస సామర్థ్యాల పెంపొందించడంతోపాటు అన్ని అంశాల్లో విజ్ఞానం పెంపొదేలా చూడాలన్నారు. సంస్కారవంతమైన విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు . ఎఫ్ఎ,ఎఫ్ఎల్ఎన్ పరీక్ష ఫలితాలను పరిశీలించారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

# హైస్ట్రీట్ స్టోర్ ప్రారంభించిన టెక్నోస్పోర్ట్ – దక్షిణ భారతదేశంలో ఏడో స్టోర్



హైదరాబాద్,మేజర్ న్యూస్: పెర్ఫార్మెన్స్ ఆధారిత, స్టైలిష్ యాక్టివ్ వేర్ లో అగ్రగామిగా ఉన్న టెక్నోస్పోర్ట్, హైదరాబాద్ లోని టోలిచౌకిలో తన తాజా ఎక్స్ క్లూజివ్ స్టోర్ ను ప్రారంభించింది. దీని ద్వారా వైబ్రెంట్, డైనమిక్ తెలంగాణ మార్కెట్లోకి సగర్వంగా అడుగుపెట్టింది. శనివారం ప్రారంభించిన ఈ కొత్త స్టోర్ టెక్నోస్పోర్ట్ పయనం లో ఒక కీలకమైన మైలురాయి. ఎందుకంటే, దక్షిణ భారతదేశంలో ఈ బ్రాండ్కు ఇది ఏడో స్టోర్. ఈ స్టోర్ 1,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. చాలా వ్యూహాత్మకంగా హై-స్ట్రీట్ ప్రాంతంలో ఉంది. ఇది వైవిధ్యమైన కస్టమర్లకు సులభంగా అందుబాటులో ఉంటుంది. ఈ లాంచ్ ను పురస్కరించుకుని టెక్నోస్పోర్ట్ మొదటి 100మంది వినియోగదారులకు కాంప్లిమెంటరీ టీషర్ట్ ను అందుకోనుంది. దీంతో పాటు కస్టమర్లు జిమ్ బ్యాగులు, పవర్ బ్యాంకులు, ఎయిర్ డోప్స్ సహా ప్రత్యేక బహుమతుల కోసం ఎదురు చూడవచ్చు. అత్యంత నాణ్యమైన యాక్సెసరీ లతో చురుకైన జీవనశైలిని ప్రోత్సహించడంలో టెక్నోస్పోర్ట్ సంస్థకు ఉన్న నిబద్ధతను ఇవన్నీ చూపుతున్నాయి. సేకరణ ప్రధానాంశాలు: ఈ స్టోర్లో టెక్నోస్పోర్ట్ వారి వింటర్ కలెక్షన్ ఉంది. ఇందులో సృజనాత్మకమైన టెక్నోవార్మ్ లైన్ ఉంది. ప్రత్యేకం గా వాతావరణం చల్లగా ఉన్నప్పుడు సరైన పనితీరు కోసం దీన్ని ప్రత్యేకంగా రూపొందించారు. అధునాతన ఫ్యాబ్రిక్ టెక్నాలజీతో రూపొందించిన తేలికపాటి జాకెట్లు, సౌకర్యవంతమైన స్వెట్ షర్టు లతో సహా ఈ ప్రాంతంలో బెస్ట్ సెల్లర్లుగా మారిన ఉత్పత్తుల శ్రేణిని ఈ సేకరణ ప్రదర్శిస్తుంది. టెక్నోడ్రై ఫ్యాబ్రిక్ వేగంగా తేమను పీల్చుకుంటుంది, త్వరగా ఆరిపోతుంది. అదేసమయంలో యూపీఎఫ్ 50+ సూర్య రక్షణ, యాంటీ మైక్రోబియల్ లక్షణాలు తీవ్రమైన వ్యాయామాల సమయంలో తాజాదనాన్ని కాపాడుతాయి. రూ.400 నుంచి రూ.999 మధ్య ధరలతో టెక్నోస్పోర్ట్ అత్యంత నాణ్యమైన యాక్టివ్ వేర్ను అత్యంత చవగానే అందిస్తుంది. ఇది ఫిట్నెస్ ఔత్సాహికులకు అందుబాటులో ఉంటుంది. ఈ వింటర్ కలెక్షన్ తన వినియోగదారుల విభిన్న అవసరాలను తీర్చే స్టైలిష్, ఫంక్షనల్, మన్నికైన యాక్టివ్ వేర్ ను అందించడంలో టెక్నోస్పోర్ట్ వారి నిబద్ధతకు నిదర్శనం.

టెక్నోస్పోర్ట్ సహ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ ఝునున్వాలా కొత్త స్టోర్ గురించి తన మాట్లాడుతూ బ్రాండుకు, విలువకు రెండింటికీ ప్రాధాన్యం ఇచ్చే వినియోగదారులు ఎక్కువగా ఉన్న శక్తివంతమైన మార్కెట్కు హైదరాబాద్ ప్రాతినిధ్యం వహిస్తుంది. టోలిచౌకి వంటి హై-స్ట్రీట్ లొకేషన్లోనే మన ఉనికిని స్థాపించడం చాలా అవసరం. ఈ వ్యూహాత్మక ఎంపిక మా లక్షిత కస్టమర్లకు సరిగ్గా సరిపోతుంది. ఫిట్నెస్ ఔత్సాహికులకు నాణ్యమైన, చురుకైన దుస్తులను అందించడానికి మా నిబద్ధతను బలపరుస్తుంది అని చెప్పారు.

టెక్నోస్పోర్ట్ సీఈఓ పుష్పెన్ మైటీ ఇక్కడిమార్కెట్ అవకాశాల గురించి మాట్లాడుతూ, ఆన్లైన్, ఆఫ్లైన్ అమ్మకాలకు అద్భుతమైన మార్కెట్గా హైదరాబాద్ ఇప్పటికే రుజువైంది. ఇక్కడ ఇప్పటికే మా డిస్ట్రిబ్యూటర్లు, జీటీ నెట్వర్క్ బాగా స్థిరపడింది. దాంతో రీటైల్ స్టోర్ ఉండడం కూడా తప్పనిసరి. గడిచిన మూడు నెలలుగా ఆన్లైన్ ఆర్డర్లలో దేశంలోని అగ్రశ్రేణి రెండు నగరాల్లో ఒకటిగా నిలుస్తోంది, డైరెక్ట్-టు-కస్టమర్ ఛానల్స్ విషయంలో టాప్ 5లో ఉంది. ఇలాంటి అద్భుతమైన మార్కెట్లో మేం భవిష్యత్తులో మరింతగా విస్తరించే విషయంలో కూడా చాలా సానుకూలంగా ఉన్నాం అని తెలిపారు.

ఎక్స్ క్లూజివ్ స్టోర్స్ విభాగం బిజినెస్ హెడ్ రోహిత్ కులకర్ణి మాట్లాడుతూ, హైదరాబాద్ మాకు ఎప్పుడూ కీలకమైన మార్కెట్. ఈ దుకాణం ప్రారంభం కేవలం ఆరంభం మాత్రమే. నగరం లోపల మరింత విస్తరించడానికి ఉన్న అవకాశాల ను మేము అన్వేషిస్తున్నాము. ఫిట్ నెస్ ఔత్సాహికుల్లో నాణ్యమైన యాక్టివ్ వేర్ కు పెరుగుతున్న డిమాండ్ ను తీర్చే బహుళ ప్రదేశాలను ఏర్పాటు చేయడమే మా లక్ష్యం అన్నారు. ఈ ప్రారంభోత్సవానికి స్థానిక మీడియా, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, ఫిట్నెస్ ఔత్సాహికులు అందరూ భారీ సంఖ్యలో హాజరయ్యారు. దీంతో అత్యున్నత నాణ్యత కలిగిన యాక్టివ్వేర్ అందించడంలో టెక్నోస్పోర్ట్ నిబద్ధత, అదే సమయంలో సృజనాత్మకమైన రీటైల్ అనుభవాలతో కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ లాంటివి మరింత వృద్ధి చెందుతాయి. భారతదేశం అంతటా శరవేగంగా విస్తరిస్తున్న టెక్నోస్పోర్ట్, వ్యక్తులు తమ చురుకైన జీవనశైలిని గడిపేందుకు వారికి సాధికారత కల్పించే ప్రత్యేకమైన ఉత్పత్తులు అందించడానికి కట్టుబడి ఉంది. టెక్నోస్పోర్ట్ అథ్లెట్ దుస్తులకు సృజనాత్మకతను తీసుకు వస్తోంది. ఇప్పుడు దానిని ప్రత్యక్షంగా అనుభవించడానికి ఇది మీకు అవకాశం! టోలిచౌకి టెక్నోస్పోర్ట్ స్టోర్ను సందర్శించండి.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డిని కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రెటరీ ఉప్పల శృతి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డిని, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డిని గాంధీభవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు విద్యకల్పన ఏకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు భాస్కర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు అశోక్, ప్రధానకార్యదర్శి జీతేందర్, డివిజన్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భాస్కర్, యువజన నాయకులు వినోద్, బొట్టు శ్రీను, షాలిని, నాగమణి, పాల్గొన్నారు.

## జగదీశ్వర్ గౌడ్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన విద్యకల్పన ఏకాంత్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ని రాష్ట్ర నాయకులు ఏకాంత్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు విద్యకల్పన ఏకాంత్ గౌడ్ డివిజన్ నియోజకవర్గం నాయకులతో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సీనియర్ నాయకులు గణేష్ గౌడ్, అల్వాల్ భాస్కర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు పల్నాటి అశోక్, ప్రధాన కార్యదర్శి యస్. పి. జీతేందర్, రంగారెడ్డి జిల్లా యూవజన కాంగ్రెస్ సెక్రటరీ శృతి శ్రీకాంత్ గౌడ్, బొట్టు శ్రీను, మునిశ్వర్ రావు, పోతురాజు, డివిజన్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భాస్కర్, వినోద్, షాలిని, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## సొమ్మొకరిదీ, సోకొకరిదీ



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : సనత్ నగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు శ్రీనివాస్ భవన్ నుండి సెవెన్ టెంపుల్స్ వరకు రోడ్ల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డా. కోట నీలిమ నిర్విరామ కృషితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి ఇక్కడి రోడ్ల పరిస్థితి గురించి విన్నవించడంతో, వారి చొరవతోనే నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. కానీ స్థానిక ఎం.ఎల్.ఏ. మాత్రం సొమ్మొకరిదీ, సోకొకరిదీ అన్నట్టుగా గొప్పలు చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క సనత్ నగర్ డివిజనే కాకుండా, రాంగోపాల్ పేట, బన్సీలాల్ పేట, ఇతర డివిజన్లలో కూడా సి.సి. రోడ్ల నిర్మాణాలు కాంగ్రెస్ ఇంచార్జి డా. కోట నీలిమ గారి చొరవ, పట్టుదలతోనే పూర్తయ్యాయని స్థానిక నాయకులు అన్నారు. గత పదేళ్లుగా బీఆరెస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నప్పటికీ, సనత్ నగర్ ఎం.ఎల్.ఏ. తలసాని శ్రీనివాస్ యాదవ్ రోడ్లు మరియు డ్రైనేజీ పరిస్థితుల అధ్వాన్న స్థితి గురించి మాట్లాడటం ఒక హాస్యాస్పద విషయమని పేర్కొన్నారు. తమ హయాంలో రోడ్లు మరియు డ్రైనేజీల వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిన విషయం గుర్తుకురాకపోవడం, కానీ ఇప్పుడు కాంగ్రెస్ చేసిన పనులను తమ పేరుగా చెప్పుకోవడం బీఆరెస్ నైజమని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారు. అప్పటి బీఆరెస్ ప్రభుత్వం అధికారంలో ఉందో లేక అంధకారంలో ఉందో ప్రజలకు బాగా తెలుసునని వారు వ్యాఖ్యానించారు. ఈ వెసులుబాట్లు అందుబాటులోకి రావడంలో డా. కోట నీలిమ అంకిత భావం ముఖ్య పాత్ర వహించిందని స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఐ. టీ. శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు వక్కలంక స్వరూప్ రాజ్ కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

## ఆర్జెడి విజయలక్ష్మిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః టి.ఎన్.జి.ఓస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా స్కూల్ ఏడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్కుమార్,కార్యదర్శి ఎం. భాస్కర్,కోశాధికారి ఎస్.డి.ప్రేమ్కుమార్,జాయింట్ సెక్రెటరి జయంతిరెడ్డిల ప్రతినిధి బృందంకల్సి ప్రత్యేకంగా ఆర్.జె.డి. విజయలక్ష్మి,అసిస్టెంట్ డైరెక్టర్ శాస్త్రి,అనసూయ,సూపరింటెండెంట్ మల్లికార్జున్లను ప్రత్యేకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి,నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.జె.డి. కార్యాలయం ప్రతి నిధులు శశికాంత్రెడ్డి, శ్రీనివాస్,అశ్విన్,రోహిత్,వెంకటేష్,సీతారాం, టి.ఎన్. జి.ఓ. యూనియన్ ప్రతినిధులు సుదర్శన్,సచిదానంద చారి,సుగుణరెడ్డి, శ్రీకాంత్, ఫెరోజ్ అహ్మద్,ప్రియదేవ్ ఠాకూర్,ముజాహిద్ అలీ,సుదర్శన్, శ్రీకాంత్, రామకృష్ణరెడ్డి,రమేష్, అరుణ, లావణ్య, మీర్జా,సూర్య,,లక్ష్మిపతి, పి. అనిల్, జునాయిద్,పర్మేష్,దామోదర్, సునీత, ఇస్మాయిల్,అనిల్ పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ



హయత్ నగర్, మేజర్ న్యూస్ః నూతన సంవత్సర సందర్భంగా సూర్య పత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించారు. శుక్రవారం హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ ఎస్సైలు వెంకట్ రెడ్డి, లింగారెడ్డి, లక్ష్మీనారాయణ, సైదులుతో కలిసి కొత్త క్యాలెండర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దూసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్పల పయనం



హైదరాబాద్ /మేజర్ న్యూస్ : గురువాయర్ అయ్యప్ప సన్నిధానంలో 41రోజుల దీక్ష పూర్తి చేసుకొని శబరిమల దర్శనానికి పయనం అయిన అయ్యప్పలు. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో అయ్యప్ప మాలదారులు గురుస్వాములు దూసరి వెంకటేష్ గౌడ్, నల మాసు ఉదయ్ గౌడ్, మహేష్ గౌడ్, కన్నే స్వాములు దూసరి మనీష్ కుమార్ గౌడ్, లోకేష్ గౌడ్ ఇముడి పూజలు నిర్వహించి బయలుదేరి శబరికి వెళ్లారు. కుటుంబ సభ్యులు అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వాములకు వీడ్కోలు పలికారు.

## టిఎన్జిఓ కేంద్ర సంఘం నేతలనుకల్సి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపిన స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః టి.ఎన్.జి.ఓస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా స్కూల్ ఏడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్కుమార్,కార్యదర్శి ఎం. భాస్కర్,జాయింట్ సెక్రెటరి జయంతిరెడ్డిల ప్రతినిధి బృందంకల్సి ప్రత్యేకంగా టి.ఎన్.జి.ఓ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్),హన్మకొండ జిల్లా అధ్యక్షులు రాజేందర్లనుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖాలీద్ అహ్మద్,యూనిట్ ప్రతినిధులు ఫెరోజ్ అహ్మద్,ప్రియదేవ్ ఠాకూర్,ముజాహిద్ అలీ,సుదర్శన్,శ్రీకాంత్,రామకృష్ణరెడ్డి,రమేష్, అరుణ, లావణ్య, మీర్జా,సూర్య,,లక్ష్మిపతి, పి. అనిల్,జునాయిద్,పర్మేష్,దామోదర్, సునీత, ఇస్మాయిల్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంధుల అక్షర ప్రధాత లూయిస్ బ్రెయిలి 216వ జన్మదిన వేడుకలు

## ◆ దివ్యాంగుల ప్రజావాణి కి 14 దరఖాస్తులు
## ◆ ఈనెల 8న దివ్యాంగుల కొరకు ప్రత్యేక జాబ్ మేళా : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

సంగారెడ్డి , మేజర్ న్యూస్ ప్రతినిధి–... జిల్లా మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖఆధ్వర్యంలో అంధుల అక్షర ప్రదాత లూయిా బ్రెయిలీ 216 వ జన్మదిన వేడుకలు శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హాజరై కలెక్టరేట్లోని లూయిా బ్రెయిలీ విగ్రహానికి పూలలంకరణ గావించి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి జన్మదిన వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లూయి బ్రెయిలీ తనకు అంధత్వం వచ్చిందని బాధపడకుండా అంధులు చదువుకోడానికి వీలుగా ప్రత్యేక లిపిని కనుగొన్నారని అన్నారు. బ్రెయిలి లిపి ద్వారా అంధులు చదవగలగటం ప్రారంభించి, తమ జీవితాల్లో స్వావలంబన సాధించారు. బ్రెయిలి లిపి ఆధారంగా కంప్యూటర్లలో బ్రెయిలి స్క్రీన్ రీడర్లు, టచ్ స్క్రీన్ బ్రెయిలి పరికరాలు





జ్ఞాపకం అందజేశారు. అనంతరం బ్లైండ్ స్టిక్స్ ను పంపిణీ చేశారు. బ్రెయిలీ లిపి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. జిల్లాలోని దివ్యాంగుల సమస్యలు పరిష్కారానికి ప్రతి నెల మొదటి శనివారం ప్రత్యేక ప్రజావాణిని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా శనివారం నిర్వహించిన ప్రజావాణిలో 14 దరఖాస్తులు అందాయని తెలిపారు. అందులో పెన్షన్ల కొరకు, ఉపకరణముల కొరకు దరఖాస్తుల అందాయని తెలిపారు. ఈ ప్రత్యేక ప్రజావాణి దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికై ఇక నుండి ప్రతి నెల మొదటి శనివారం ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దివ్యాంగుల కొరకు ప్రైవేట్ రంగంలో జాబులు కొరకు జిల్లా ఉపాధి అధికారి ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం ఆడిటోరియంలో యందు ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్

అభివృద్ధి చెందాయని తెలిపారు . బ్రెయిలి లిపి ఒక సింపుల్ కాన్సెప్ట్ అయినా, అంధుల చదవడం, వ్రాయడం, విద్యను స్వేచ్ఛతో పొందడంలో గణనీయమైన మార్పు తీసుకొచ్చింది. ఈ లిపి 6 బిందువుల ఆధారంగా రూపొందించబడింది, ఇది అక్షరాలు, సంఖ్యలు, సంగీతం వంటి వివిధ అంశాలను సులభంగా ప్రదర్శించగలుగుతుంది. బ్రెయిలీ లిపి ఆధారంగా ఎంతోమంది అంధులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు . సివిల్ సర్వీసులల్లో ర్యాంకులు సాధించి కలెక్టర్లు అవుతున్నారని గుర్తు చేశారు . అంధులు సామాన్యులకు కూడా తీసిపోకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అంధులు అందరూ తమ వైకల్యాన్ని మరచి, మనోధైర్యంతో పట్టుదల వదలకుండా కృషిచేసి విజయం సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. జిల్లాలో అందులో కోసం ప్రత్యేకంగా సౌండ్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు .లూయిస్ బ్రెయిలి అందరికి మార్గదర్శనం, అంధుల పట్ల శ్రద్ధ, అభిరుచి ,సేవా భావంతో చేసిన పనులు మనందరికీ స్ఫూర్తి. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి తన లక్ష్యాన్ని చేరుకునే శక్తి నిచ్చింది. లూయిస్ బ్రెయిలి పేరు చరిత్రలో శాశ్వతంగా నిలిచి అంధుల హక్కుల కాంతి వంతమైన చిహ్నంగా నిలుస్తుందని , లూయి బ్రెయిలీ జన్మదిన వేడుకలు సందర్భముగా అంధులకు



తెలిపారు. జిల్లా లోని నిరుద్యోలైన దివ్యాంగులు తగిన విద్యార్థులు గల ధృపత్రాలతో హాజరై ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు . ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి, జడ్పి సీఈవో జానకి రెడ్డి , జిల్లా సంక్షేమ అధికాణి, శ్రీమతి కె లలిత కుమారి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ అనిల్ కుమార్, జిల్లా అంధుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎస్. ప్రవీణ్ కుమార్ ,ఏ లక్ష్మణ్ , కే మహేష్ ,జ్ఞానేశ్వర్ , విట్టల్, జుబేదా, రాంశెట్టి , తదితరులు పాల్గొన్నారు

# ధనుర్మాస ఉత్సవ వేడుకలు విజయవంతం చేయండి



సంగారెడ్డి మేజర్ న్యూస్ : ధనుర్మాసం సందర్భంగా జై శ్రీమన్నారాయణ చారిటబుల్ ట్రస్ట్, శ్రీ జగన్నాథ తదియారాధన సేవ ట్రస్ట్, శ్రీ గోకులం గోశాల వారి ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ వైకుంఠపురం ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదాచార్య స్వామి తెలిపారు. శనివారం వైకుంఠపురం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఈనెల 6వ తేదీన సోమవారం శ్రీవారి రథయాత్ర, పదవ తేదీన వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం, 11వ తేదీన వైకుంఠ ద్వాదశి, 12వ తేదీన కూడారై (1008 క్షీరాన్న ప్రసాద నివేదన), 13వ తేదీ సోమవారం గోదారంగనాదుల కళ్యాణోత్సవం, 14వ తేదీన ఏకాంత సేవ, 15వ తేదీన సర్వమంగళ దేవి ఆవిర్భావోత్సవము తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగాలరని ఆయన కోరారు. ఈ సమావేశంలో పురం వీరేందర్, దేవేందర్, యశ్వంత్, ద్వారకా రవి, ఎల్లింతల రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారి క్యాలెండర్ ఆవిష్కరించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీకి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల.సంజీవరెడ్డి ఆదేశానుసారం శనివారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి మాషు పటేల్ యూత్ కాంగ్రెస్ నాయకులు బి.రాజు రవి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మంత్రి లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఆర్అండ్బి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నీ మరియు రోడ్డురవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని శనివారం మంత్రి క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకంక్షలు తెలియజేసి నా,ఖేడ్ నియోజకవర్గనికి ఆర్టీసీ బస్సు డిపో కీ అదనపు బస్సులు మంజూరు చేయాలి అని కోరిన నారాయణఖేడ్



శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల.సంజీవరెడ్డి మరియు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ



మునిపల్లి మేజర్ న్యూస్ : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు శనివారం నాడు మండల కేంద్రమైన మునిపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో చెక్కులను రాయ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి ఎమ్మార్వో ఆశాజ్యోతి అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, సంగారెడ్డి జిల్లా ఎంపీటీసీ పోరం ఉపాధ్యక్షుడు బుర్కల పాండు, డిప్యూటీ ఎమ్మార్వో కృపానందం, ఆర్ ఐ సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాల వీర హనుమాన్ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని శ్రీ బాల వీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పురోహితులు దేశాయిపేట మెట్టురాముల శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం ,చందన అలంకరణ ,హారతి ,తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాధన అందజేశారు. గ్రామం తో పాటు పరిసర గ్రామాల భజన భక్తులు ఆలయంలో భజనలు చేశారు. ఈ సందర్భంగా పురోహితులు మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని అన్నదానం చేస్తే సకలం శుభం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.